# 6

# పరిశుద్ధాత్మ వరములు

*"కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని* ***ఆత్మ*** *యొక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే, అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి* ***ఆత్మ*** *ప్రత్యక్షత అనుగ్రహింప బడుచున్నది" (1 కొరింథీ. 12:4–7).*

పరిశుద్ధాత్మచే అనుగ్రహింపబడే వరములను పరిశుద్ధాత్మ అను "వరముతో" తికమకచేయకూడదు. పరిశుద్ధాత్మ అను "వరము" (Gk.: *dorea* ) పరిశుద్ధాత్మయే (అపో. 10:44, 45; 11:17), అయితే పరిశుద్ధాత్మచే అనుగ్రహింపబడే "వరములు" (Gk.: *chrisma*) దైవికముగా అనుగ్రహింపబడే మానవాతీత శక్తులు (రోమా 1:11; 12:6; 1 కొరింథీ. 1:7; 12:4, 9, 28, 30, 31; 1 తిమోతి 4:14; 2 తిమోతి 1:6). *Chrisma* అనేవి ప్రకృతిలో మానవాతీతము కాని వరములను కూడ సూచింపవచ్చు ("కృపావరము" అని కూడ దీన్ని తర్జుమా చేయవచ్చు; 2 కొరింథీ. 1:11.) (రోమా 5:15, 16; 6:23; 11:29; 12:6–8; 1 పేతురు 4:10, 11.)

పౌలు యిలా అన్నాడు: "కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని **ఆత్మ** యొక్కడే" (1 కొరింథీ. 12:4). వివిధములైన కృపావరాలున్నాయంటే, కొరింథీయులకు వివిధములైన ఆత్మలున్నాయని పౌలు పాయింటు కాదు. విభజనకుబదులు (1 కొరింథీ. 1:10–12), **ఆత్మ** యొక్క నానావిధములైన వరములు "**ఆత్మ** కలిగించు ఐక్యత" (ఎఫెసీ. 4:3)ను తీసికొని రావలసియుంది. అనేక అవయవములు కలిగియున్న మానవ దేహాన్ని క్రీస్తు శరీరానికి పోల్చి పౌలు ఉదాహరించాడు (1 కొరింథీ. 12:12, 13).

## నానా విధములైన వరములు

1 కొరింథీ. 12లో పౌలు తొమ్మది కృపావరములను పేర్కొన్నాడు: "బుద్ధి వాక్యము," "జ్ఞాన వాక్యము" (8 వ.); "విశ్వాసము," "స్వస్థపరచు వరము" (9 వ.); "అద్భుత కార్యములు చేయు శక్తియు," "ప్రవచన వరము," "ఆత్మల వివేచనయు," "నానావిధ బాషలును," "భాషల అర్థము చెప్పు శక్తియు" (10 వ.). కొరింథులోనున్న ఏ ఒక్క క్రైస్తవునికిని ఈ వరాలన్నీ లేవు. "ఉద్దేశము పంచియిచ్చుట అంటే ఏ ఒక్కనికిని ప్రతీదీ లేదని యిందు గుప్తమైయున్నది" అని F. W. Grosheide సరిగ్గా చెప్పాడు.[1] అపొస్తలులు ప్రతి వరమును కలిగియుండ వచ్చునేమో గాని, మరి ఎవనికిని లేదు.

కొరింథు సంఘములో ఉన్న అద్భుత వరములన్నియు ఒకే మూలంనుండి వచ్చాయి:

అవన్నియు ఆత్మయొక్క యిష్టానుసారంగానే యివ్వబడ్డాయి. పౌలు ఈ విషయాన్ని నొక్కి చెప్పడానికి జాగ్రత్తపడ్డాడు: "అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు కార్యసిద్ధి కలుగుజేయుచున్నాడు" (1 కొరింథీ. 12:11). "ఆత్మ/ప్రభువు/దేవుడు అంటూ దైవికమైన ప్రతి వ్యక్తిని నొక్కి చెప్పడంలో, ఈ వరములు పరిచర్యలు అనే ఈ వివిధములైన వరములలో ఒక్కొక్కరు ప్రత్యక్షపరచబడ్డారు. ఈ విధంగా, దేవత్వంలోని ఏకత్వం ఒకే విధమైన వరములయందు గుప్తం చేయబడలేదు, గాని, అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే"యని Gordon Fee వ్యాఖ్యానించాడు.[2]

గర్వాన్ని బట్టి అసూయ, విభజన కలిగేదానికి బదులు, కృపావరములు కలిగి యుండడంవలన ఐక్యత ఏర్పడి ఉండాలి. తమ సొంతమైన యోగ్యతలవలననో లేక సామర్థ్యమువలననో ఆయా కృపావరములను కలిగియుండలేదని పొందినవారు గ్రహించవలసియుండాలి. పైగా (ఆత్మద్వారా) ఈ వరములను ప్రసాదించిన ప్రభువు సమస్తమైన మహిమ, ఘనతకు పాత్రులై ఉన్నారు.

ఒక్కొక్కనికి ప్రతి వరము ఉంది అనకుండ, కొరింథులోని ఒక్కొక్క క్రైస్తవునికి ఒక్కొక్క వరము యివ్వబడినట్టు పౌలు నొక్కి చెప్పాడు:

> అందరు అపొస్తలులా? అందరు ప్రవక్తలా? అందరు బోధకులా? అందరు అద్భుతములు చేయువారా? అందరు స్వస్థపరచు కృపావరములు గలవారా? అందరు భాషల అర్థము చెప్పుచున్నారా? (1 కొరింథీ. 12:29, 30).

Robert Bratcher సూచించినట్టు, "... ఈ రెండు వచనాలలో ఏడు విదితమైన ప్రశ్నలున్నాయి; 'లేదు' అనే జవాబునే అవన్నీ ఎదురు చూస్తున్నాయి."[3] ప్రతి క్రైస్తవునికి ఒకే విధమైన సామర్థ్యము కలిగించడం అద్భుత శక్తుల యొక్క ఉద్దేశం కాదు.

## కృపావరముల ఉద్దేశం

కృపావరము పొందినవాని స్వప్రయోజనం కొరకు కాక, సంఘ నిర్మాణంలో అందరి ప్రయోజనం కొరకు కృపావరములు ఉద్దేశింపబడ్డాయి. కొరింథీయులు ఈ సత్యాన్ని విస్మరింపకుండునట్టు పౌలు శ్రద్ధవహించాడు.

> అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి **ఆత్మ** ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది (1 కొరింథీ. 12:7).

> సుందరములైన మన అవయవములకు ఎక్కువ సౌందర్యమక్కర లేదు. అయితే శరీరములో వివాదములేక, అవయవములు ఒకదానినొకటి యేకముగా పరామర్శించు లాగున, దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలుగజేసి, శరీరమును అమర్చియున్నాడు (1 కొరింథీ. 12:24, 25).

తక్కిన ప్రతి కృపావరమువలెనే, ప్రవచించు కృపావరము యొక్క ఉద్దేశం, సంఘ

క్షేమాభివృద్ధి: “క్షేమాభివృద్ధియు హెచ్చరికయు ఆదరణయు కలుగునట్లు, ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడుచున్నాడు” (1 కొరింథీ. 14:3); “మీరు ఆత్మసంబంధమైన వరముల విషయమై ఆసక్తిగలవారు గనుక సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగునిమిత్తము అవి మీకు విస్తరించునట్లు ప్రయత్నము చేయుడి” (1 కొరింథీ. 14:12). “... సమస్తమును క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి” (1 కొరింథీ. 14:26). “సమస్తమును” అనే ప్రయోగం – క్రైస్తవ కూడికలలో భాషలు మాట్లాడడంతో పాటు తక్కిన వరాలన్నీ సంఘ క్షేమాభివృద్ధి నిమిత్తము ఉద్దేశించబడ్డాయి.

Frederick Dale Bruner యిలా వ్యాఖ్యానించాడు,

> వరములను పౌలు స్థానిక సంఘము యొక్క అత్యున్నతమైన దృష్టినుండి చూచాడు. ఆ దృష్టినుండి చూస్తే ఏ వరముయొక్క ఉనికియు అంత విలువైనదిగా గోచరించలేదు కాని గ్రహించే విధానంలో యితరులకు క్షేమాభివృద్ధి కలుగునట్లు మాత్రమే అది అందించబడాలి. అది సంఘం కొరకు ఉపయోగించినప్పుడే కృపావరము “ఉనికి”లో పౌలు తలంచాడు, అలా కాకుంటే అది నిజంగా ప్రశ్నించబడే స్థితిలో ఉన్నట్టే.[4]

## కృపావరములు పొందినవారు

అంతకు మునుపే వారు పరిపూర్ణతకు చేరుకున్నందుకు కాదు, ఆత్మ సంబంధమైన పరిపక్వతకు క్రైస్తవులను పెంచ సహాయపడునట్లు ఆత్మ సంబంధమైన వరములు యివ్వబడ్డాయి. కృపావరములు యిటీవల మార్పు పొందినవారికే యివ్వబడ్డాయి కాని (అపొ. 8:14–18; 19:6), ఆత్మ సంబంధంగా అధికమైన లోతులను అందుకున్న వారికి అవి అనుగ్రహింపబడలేదు. ఎదుగవలసిన స్థితిలోనున్న కొరింథు సంఘము నూతన క్రైస్తవులతో నిర్మింపబడింది.

Bruner యిలా అన్నాడు: “ఆత్మ సంబంధమైన వరములు (పౌలు యొక్క ప్రయోగాన్ని ఉపయోగించాలంటే, కృపలు) ఏర్పరచబడిన కొందరికే పరిమితి చేయబడలేదు, ఒకవేళ, వారిగాఢమైన సమర్పణకు అసాధారణమైన ప్రత్యక్షతలను కనుపరచవచ్చు లేదా ఆత్మకు ఎక్కువైన సన్నిహితత్వాన్ని చూపవచ్చు.”[5]

ప్రత్యేకమైన ఆత్మసంబంధమైన వరములు కలిగియుండుట ఆత్మసంబంధమైన ఆధిక్యత కలిగియుండుట కాదనడానికి కొరింథు సంఘమే రుజువు. పౌలు యొక్క అంచనాను బట్టి, కొరింథు సంఘము ఆత్మ సంబంధమైన పరిపక్వము లేనిదైయుంది. ఆ క్రైస్తవులను గూర్చి అతడు యిలా రాశాడు,

> సహోదరులారా, ఆత్మ సంబంధులైన మనుష్యులతో మాటలాడినట్లు నేను మీతో మాటలాడలేకపోతిని; శరీరసంబంధులైన మనుష్యులే అనియు, క్రీస్తునందు పసిబిడ్డలే అనియు, మీతో మాటలాడవలసివచ్చెను. అప్పటిలో మీకు బలము చాలకపోయినందున పాలుతోనే మిమ్మును పెంచితిని గాని అన్నముతో మిమ్మును పెంచులేదు. మీరింకను శరీరసంబంధులై యుండుటవలన ఇప్పుడును మీరు బలహీనులైయున్నారు కారా? మీలో అసూయయు కలహమును ఉండగా మీరు శరీర సంబంధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా? (1 కొరింథీ. 3:1–3).

పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందుటద్వారా, అపొస్తలత్వపు గురుతుగా ప్రత్యేకమైన గురుతులు అనుగ్రహింపబడ్డాయి (2 కొరింథీ. 12:12; అపో. 1:8; 2:1–4లను కూడ చూడు). అన్యజనులను రక్షణలోనికి అంగీకరించినట్టు సూచించడానికి దేవుడు ఈ గురుతులను కూడ వినియోగించుకున్నాడు (అపో. 10:44, 45; 11:15; 15:7–9). అపొస్తలులు చేతులుంచుట ద్వారా ప్రత్యేకమైన శక్తులు పొందునట్లు ఆత్మ వారికి అనుగ్రహించాడు (అపో. 8:14–18; 19:5, 6; 2 తిమోతి 1:6). పరిశుద్ధాత్మ బాప్తిస్మమును, అపొస్తలులు చేతులుంచి ప్రార్థించుటవలన అనుగ్రహింపబడిన వరములును పూర్తిగా వేరైనవి.[6]

2 తిమోతి 1:6లో పౌలు తిమోతికి చెప్పిన ప్రతిపాదనను ఉపయోగించి, పరిశుద్ధాత్మను యివ్వగలిగింది అపొస్తలులు మాత్రమే కాదనడానికి రుజువు అని కొందరు అభిప్రాయపడ్డారు. "హస్తనిక్షేపణవలన" తిమోతి *chrisma* వరమును పొందినట్లు పౌలు తిమోతికి రాశాడు. అంతకుముందు, "పెద్దలు హస్తనిక్షేపణము చేయగా" తిమోతికి వరము అనుగ్రహింపబడినట్టు, రాశాడు (1 తిమోతి 4:14).

> "ద్వారా" లేక "వలన" (Gk: *dia*, genitiveతో వినియోగించినప్పుడు, దాని భావం the *agency of means* by which another acts) పౌలు చేతులుంచుట వలన తిమోతి వరాన్ని పొందాడు (2 తిమోతి 1:6). "పెద్దలు హస్త నిక్షేపణము చేయగా" (*meta* "తో") దాని వెంట వచ్చిన (1 తిమోతి 4:14). తిమోతి ఎలా వరాన్ని పొందాడో వర్ణించడానికి రెండువేరైన prepositions ఉపయోగించబడ్డాయి. పౌలు చేతులుంచడం దానివెంట పెద్దలు హస్తనిక్షేపణ చేయడంతో తిమోతికి వరము అనుగ్రహించబడింది. పౌలు చేతులుంచడంవలన వరము అనుగ్రహింపబడింది, పెద్దలు చేతులుంచుటతో ఆ వరమును వినియోగించ డానికి నియమమయ్యింది.[7]

చేతులుంచడానికి పలు ఉద్దేశాలున్నాయి: (1) ఒకనిని ఆశీర్వదించడానికి (మత్తయి 19:15), (2) స్వస్థత అనుగ్రహించే తాకుడు శక్తిని దయచేయడానికి (లూకా 4:40; 13:13), (3) పరిశుద్ధాత్మ వరాలను యివ్వడానికి (అపో. 8:14–18; 19:6; 2 తిమోతి 1:6), (4) ప్రత్యేకమైన పనులకు బాధ్యతలతో నియమించడానికి (అపో. 6:6; 13:3). సువార్తికుని పనిచేయు నిమిత్తం తిమోతిని సిద్ధపరచడానికి చివరి రెండు ఉద్దేశాలు జరిగాయి. పౌలు చేతులుంచుట "ద్వారా" తిమోతికి ప్రత్యేకమైన వరము అనుగ్రహింప బడింది (2 తిమోతి 1:6). పౌలు చేతులతో పాటు ఆ వరమును ఉపయోగించుకొనునట్లు పెద్దలు తిమోతిపై తమ చేతులుంచారు (1 తిమోతి 4:14).

కేవలం కొందరు మాత్రమే పరిశుద్ధాత్మ వరములు కలిగియున్నారు: (1) అపొస్తలులును అన్యజనులలోనుండి తొలిగా మార్పుచెందినవారు తప్ప, తక్కినవారికి అపొస్తలులు చేతులుంచడంవలన ఆత్మసంబంధమైన కృపావరములు పొందారు (అపో. 19:6). (2) అట్టి వరములు (Gk.: *chrisma*; రోమా 1:11) ఎవరి ద్వారా అనుగ్రహింపబడ్డాయో ఆ అపొస్తలులు వాటిని పొందేవారికి దగ్గర ఉండాలి. (3) అనుగ్రహింపబడే ప్రతి వరము పరిశుద్ధాత్మ యిష్టముపైననే గాని, పొందేవాని యిష్టం మీద ఆధారపడియుండదు (1 కొరింథీ. 12:11). (4) సంఘములో వరముల ఉనికి, అపొస్తలుడు ఆ స్థానిక సంఘాన్ని దర్శించాడనే

దాన్ని సూచిస్తుంది (1 కొరింథీ. 9:1, 2).

ఉదాహరణకు, కొరింథులోని సంఘము, "ఏ కృపావరమందును లోపము లేకయుంది" (1 కొరింథీ. 1:7). ఇది సత్యం ఎందుకంటె అపొస్తలుడైన పౌలు కొరింథులో ఉన్నాడు. కొరింథులో పౌలు చేసినట్టు, తమ అపొస్తలత్వానికి గురుతుగా తక్కిన అపొస్తలులు కూడ ఈ కృపావరములను యిచ్చియుండవచ్చు (2 కొరింథీ. 12:12). అయితే, యితరులు అక్కడికి వెళ్లినట్టు లేరు. ఈ వాస్తవాన్ని ఆధారం చేసికొని, తన అపొస్తలత్వానికి ముద్రగా కొరింథు సంఘాన్ని ఉపయోగించుకున్నాడు:

> నేను స్వతంత్రుడను కానా? నేను అపొస్తలుడను కానా? మన ప్రభువైన యేసును నేను చూడలేదా? ప్రభువునందు నా పనికి ఫలము మీరు కారా? ఇతరులకు నేను అపొస్తలుడను కాకపోయినను మీమట్టుకైనను అపొస్తలుడనైయున్నాను. ప్రభువునందు నా అపొస్తలత్వమునకు ముద్రగా ఉన్నవారు మీరే కారా? (1 కొరింథీ. 9:1, 2).

కొరింథు సంఘము పౌలు అపొస్తలత్వానికి ముద్రగా ఉంది. ఎందుకంటె వారు ఏ కృపావరమునందును లోపము లేనివారైయున్నారు. అపొస్తలులు యివ్వగల వరములన్నియు వారికున్నాయి. ఎవరైనా పౌలు అపొస్తలత్వాన్ని ప్రశ్నించినట్టయితే, అతడు కొరింథులోని పరిశుద్ధులవైపు చూపి, "వారు నా అపొస్తలత్వానికి ముద్రగా ఉన్నారని" అంటాడు. కేవలం అపొస్తలులు మాత్రమే అట్టి వరాలను అందించువారై యున్నందునను – కొరింథులో మరి ఏ యితర అపొస్తలుడు లేనందునను – కొరింథీయులు కలిగియున్న కృపావరములే పౌలు అపొస్తలుడనడానికి కాదనలేని రుజువుగా నిలిచి యుంది. ఈ సత్యాన్ని ఆధారం చేసికొని, కేవలం అపొస్తలులు మాత్రమే వరముల నిచ్చు సాధనములుగా ఉన్నట్టును – అపొస్తలులు కానివారు ఈ పని చేయఁగలిగితే, కొరింథును పౌలు తన అపొస్తలత్వానికి ముద్రగా ఉపయోగించుకోలేకయుండేవాడే.

## కృపావరములు స్వభావము

ఆ తొమ్మిదింటిలో ప్రతి కృపావరమును బాల్యదశలో ఉన్న కొరింథు సంఘమునకు ప్రయోజనకరముగా ఉంది. ఆ సమయంలో, దేవుని ప్రత్యక్షత యింకను సంపూర్ణం కాలేదు; ఆయన వాక్యము దాఖలు చేయబడియుండలేదు. అది స్థిరపరచబడవలసియుంది. అందువలన, విశ్వసించిన సమాజంలో కృపావరములు, ఈ నూతన క్రైస్తవులకు బోధించి బలపరచుటలో ప్రయోజనకరమైయుంటాయి.

"జ్ఞాన వాక్యము" అనే కృపావరము (1 కొరింథీ. 12:8) ఆత్మ ద్వారా అందింపబడిన దైవ సందేశము (1 కొరింథీ. 12:11), మానవ ప్రయాస, వాని సామర్థ్యాన్ని చాటేదానికంటె వ్యత్యాసమైనదైయుంటుంది. ఈ వ్యత్యాసాన్ని పౌలు నొక్కి చెప్పాడు:

> మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన

తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వినియోగించితిని.

> పరిపూర్ణులైనవారి మధ్య జ్ఞానమును బోధించుచున్నాము, అది యీ లోక జ్ఞానము కాదు, నిరర్థకులై పోవుచున్న యీ లోకాధికారుల జ్ఞానమును కాదుగాని దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము; ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను (1 కొరింథీ. 2:4–7).

> ... మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక **ఆత్మ** నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము ( 1 కొరింథీ. 2:13).

"జ్ఞాన వాక్యము" అని పౌలు వాడినప్పుడు, మానవ జ్ఞానమనేది గాక, ఆత్మచే యివ్వబడిన దేవుని జ్ఞానమనేది పౌలు మనస్సులో ఉంది.

"జ్ఞానవాక్యము" వలెనే "బుద్ధివాక్యము" అనేది (1 కొరింథీ. 12:8), దైవికముగా ప్రసాదింపబడి తెలివి లేక బుద్ధి (Gk.: *gnosis*)[8] జ్ఞానముతో పాటు ఈ బుద్ధి క్రీస్తునందు గుప్తమైయుంది (కొలస్సీ. 2:2, 3), ఆత్మ ద్వారా అది బయలుపరచబడేవరకు మర్మమైయుంటుంది (ఎఫెసీ. 3:3–5). బైబిల్లో ప్రస్తావించబడిన మరియొక తెలివి మానవ తార్కిక వివేచనతోను అనుభవముతోను గడింపవచ్చు (Gk.: *sunioda*; అపో. 5:2). మానవ తెలివికి మారుగా, "బుద్ధి వాక్యము" అనేది దేవునికి సంబంధించినదై ప్రత్యక్షత ద్వారానే బయలుపరచబడుతుంది (రోమా 11:33).

ఆత్మచే యివ్వబడే విశ్వాసము (1 కొరింథీ. 12:9) దేవుని వాక్య పఠనం ద్వారా కలిగిన విశ్వాసము కాదు (అపో. 17:11, 12; రోమా 10:17) దేవుని వాక్యము ద్వారా బయలుపరచిన ఉపదేశ ఏర్పాటుకు సహా వ్యత్యాసమైనదైయుంటుంది. (గలతీ. 3:23; ఫిలిప్పీ. 1:27; 1 తిమోతి 3:9; యూదా 3). ఆత్మ ప్రసాదించు ఈ విశ్వాసము వరముగా యివ్వబడింది. ఈ విశ్వాసాన్ని పొందినవారికి ప్రకృతికి అతీతమైన శక్తులు లభ్యమౌతాయి (1 కొరింథీ. 12:11; 13:2).

"స్వస్థపరచు వరము" మరియు "అద్భుతములుచేయు శక్తియు" కూడ (1 కొరింథీ. 12:9, 10) ఆత్మ వరములైయున్నాయి.

"ప్రవచనము" మరియు "ఆత్మల వివేచన" అనేవి దేవుని వాక్య ప్రత్యక్షతకు సంబంధించినవి (1 కొరింథీ. 12:10). క్రైస్తవయుగానికి ముందు కాలంలో, పాత నిబంధన ప్రవక్తల ద్వారా దేవుడు తన వాక్యాన్ని బయలుపరచాడు (2 పేతురు 1:20, 21). క్రైస్తవ యుగములో సహితము దేవుని వాక్యము ప్రతి ఒక్కనికి బయలుపరచలేదు. ఆయన తన ప్రత్యక్షతను ఆత్మ ద్వారా అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచాడు. వారు రాసిన దానిని చదువుటవలన దేవుని ప్రత్యక్షతను యితరులు గ్రహించుకొనగలరు (ఎఫెసీ. 3:3–5).

ఆత్మల వివేచనయను కృపావరము గలవారు అబద్ధ బోధకు సత్యబోధకు మధ్య తారతమ్యాన్ని వేరుచేయగలవారైయుంటారు (1 కొరింథీ. 12:10; 14:29).

ఈ జాబితాకు అడుగు భాగంలో "నానా విధ భాషలు" మరియు "భాషలకు అర్థము చెప్పుటయు" చేర్చబడ్డాయి (1 కొరింథీ. 12:10). ఈ కృపావరములను పొందినవారు తాము నేర్చుకొనిన భాష మాట్లాడతారు లేదు అంతకుముందు ఎరుగని భాషకు భావాన్ని చెప్పుతారు.[9]

ఈ వరముల ఉద్దేశం పరిశుద్ధాత్మను మహిమపరచబడడమో లేక దాన్ని పొందినవాని మహిమపరచడమో కాదు. "ఆయన నన్ను మహిమపరచును" అని ప్రభువు ఆత్మను గూర్చి తెలిపారు (యోహాను 16:14ఎ). ఏ ఉపదేశమైనా లేక ఆచరణయైనా క్రీస్తు ప్రభువుకంటె ఎక్కువైన మహిమ వ్యక్తికిగాని, పరిశుద్ధాత్మకు గాని తెచ్చినట్టయితే, అట్టిది పరిశుద్ధాత్మ యొక్క పనితో పొసగినదైయుండదు.

## ముగింపు

బాల్యదశలో ఉన్న సంఘము పరిపక్వమునకు ఎదుగుటకును, విశ్వాసమందు స్థిరపరచబడుటకును, క్షేమాభివృద్ధి చెందుటకును ఆత్మ సంబంధమైన కృపావరములు యివ్వబడ్డాయి. ఈ కృపావరములు అపొస్తలులకు అప్పగించబడ్డాయి. అపొస్తలులు చేతులుంచడం ద్వారా, ఆత్మ తన చిత్తానుసారంగా ఈ కృపావరములను పంపిణీచేస్తాడు. విశ్వాసములో అభివృద్ధి పొందునట్లు సహాయపడడానికి బాల్యదశలో ఉన్న క్రైస్తవులకు ఈ వరములు యివ్వబడ్డాయి. ఈ వరములను ప్రసాదించు పరిశుద్ధాత్మను, వాటిని పొందిన వ్యక్తులను కాక క్రీస్తును మహిమపరచుటకు అవి యివ్వబడ్డాయి.

సూచనలు

[1]F. W. Grosheide, *Commentary on the First Epistle to the Corinthians,* The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1953), 283. [2]Gordon D. Fee, *The First Epistle to the Corinthians,* The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 586. [3]Robert G. Bratcher, *A Translator's Guide to Paul's First Letter to the Corinthians* (New York: United Bible Societies, 1982), 124. [4]Frederick Dale Bruner, *A Theology of the Holy Spirit* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), 290. [5]Ibid. [6]పరిశుద్ధాత్మ అంతరంగంలో నివసించడానికిని – అద్భుతవరాలు ప్రసాదించడానికిని వ్యత్యాసముంది. కుమారత్వాన్ని స్థిరంచేయడానికి పరిశుద్ధాత్మ క్రైస్తవులందరి అంతరంగంలో నివసిస్తాడు, అద్భుత వరాలైతే అపొస్తలులు చేతులుంచడంవలన అనుగ్రహించబడతాయి. [7]Owen D. Olbricht, *Baptism: New Birth or Empty Ritual?* (Delight, Ark.: Gospel Light Publishing Co., 1994), 141-42. [8]లూకా 1:77; 11:52; రోమా 2:20; 11:33; 15:14; 1 కొరింథీ. 1:5; 13:2, 8; 14:6; 2 కొరింథీ. 2:14; 4:6; 8:7. [9]భాషలు మాట్లాడే విషయంపై చర్చకు "భాషలు మాట్లాడుట & పరిశుద్ధాత్మ" అనే పాఠమును చూడు.